సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సోమవారం 8, ఏప్రిల్, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## మున్నేరు చెక్ డ్యాం వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




2లో

# డాక్టరేట్ పురస్కారం అందుకున్న పిట్టల నాగేశ్వరావు

- 40 సంవత్సరాల అవిరళ సామాజిక సేవా కృషికి దక్కిన అంతర్జాతీయ అవార్డు..
- కరోనా బాదితులను ఆదుకోవడం.
- కరోనాతో మరణించిన కుటుంబాల పరామర్శ- ఓదార్పు యాత్ర..
- రాజకీయ నాయకులు, పోలీసుల సహకారంతో ఏజెన్సీ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు..
- యాక్సిడెంట్లకు గురైన వారిని ఆసుపత్రికి తరలించడం..
- చికిత్సలో రాయితీలు కల్పించి పేదలను కాపాడటం
- ప్రార్ధన మందిరాలకు, దేవాలయాలకు విరాళాలు అందజేయడం..







ఖమ్మం, (సూర్య బ్యూరో): అన్ని వర్గాల ప్రజలకు, బాధితులకు లబ్ధి కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణ .. 40 సంవత్సరాలుగా సామాజిక సేవలు కృషికి చేసినందుకు గాను ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు డాక్టరేట్ అందుకున్నారు. 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులుగా ఉన్నారు. పిట్టల నాగేశ్వరరావు. పిట్టల నాగేశ్వరరావు తనకు అవార్డు పట్ల స్పందిస్తూ అంతర్జాతీయ సామాజిక సేవ అవార్డు దక్కినందుకు హర్షం వ్యక్తం చేశారు, అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందు ఉంటానని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

2లో



2లో

## ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు

ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

ఖమ్మం, ఏప్రిల్ 07 : ఖమ్మం ఖిల్లా లోపల ఉన్న మసీదులో ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఇఫ్తార్ విందు ఇచ్చారు.రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కూసుమంచిలో ఉత్సాహంగా వినోద్ రావు ఛాయ్ పై చర్చ



2లో

ఖమ్మం, (సూర్య బ్యూరో): భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి వినోద్ రావు తాండ్ర పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం నాడు విస్తృతంగా పర్యటించారు. రూరల్ మండలంలో పలు గ్రామాలతో పాటు తిరుమలాయ పాలెం, కూసుమంచి లలో అనేక మంది రైతులను కలిసి వారి సాధకబాధకాలను విన్నారు. వ్యవసాయంలో తాము నష్టపోతున్న విధానాన్ని రైతులు వివరించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కంటి తుడుపు చర్యలతో రైతులను అశ్రద్ధ చేశాయని వినోద్ రావు అన్నారు.



# వేటగాళ్లు చిక్కారు

- విదేశీ తుపాకీతో వేటకు సిద్ధం మైన వేటగాళ్ళు
- ఫారెస్ట్ అధికారుల అదుపులో ఆరుగురు నిందితులులి
- తుపాకీ, మందుగుండు సామగ్రి స్వాధీనం



2లో

# డాక్టరేట్ పురస్కారం అందుకున్న పిట్టల నాగేశ్వరావు..






మొదటి పేజీ తరువాయి

తాను గత 40 సంవత్సరాలుగా బొగ్గు నిక్షేపాలకు పుట్టినిల్లు అయిన బొగ్గుట్ట ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతంలోని పలు మండలాల్లో పేద గిరిజన బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డును ప్రదానం చేశారని వివరించారు. తమిళనాడు రాష్ట్రం ఉసూరులో క్లారిస్టా 5 స్టార్ హెరిటల్ లో ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ వారి ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నాని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం ఏజెన్సీ మండలాల్లో ఎన్నో సామాజిక కార్యమాలు చేసినందుకు గాను ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నాని, నాకు ఈ గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు గర్వపడుతున్నానని, అవార్డు తనకు గౌరవ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందనిభవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని ప్రకటించారు. తనకు అవార్డు ప్రధాన కార్యక్రమంలో అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె. హరిదాస్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఏవి నాగేశ్వరరావు తదితర ప్రముఖులు ఉన్నారని గర్వంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు, యాక్సిడెంట్లు గురైన బాధితులను ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించడంతో పాటు చికిత్స ఖర్చులు తగ్గించేలా ఆర్థిక తోడ్పాటు అందించడం, కాంచనపల్లి కొమరారం బయ్యారం తంబాలపల్లి ప్రాంతాల్లో కరోనాతో మరణించిన కుటుంబాలను పరామర్శించేందుకు ఓదార్పు యాత్రలు నిర్వహించి, ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు, రాజకీయ నాయకులు పోలీసుల సహకారంతో హెల్త్ క్యాంపులు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేసి వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. అన్ని మతాల వారిని ఆదరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా ప్రార్ధనా మందిరాలకు, దేవాలయాలకు తన శక్తి మేరకు విరాళాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ విధంగా తాను వైద్య వృత్తిలో ఉంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలను గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నానని, తన 40 సంవత్సరాల సామాజిక సేవా కార్యక్రమాల అవిరళ కృషికి సామాజిక సేవా రంగంలో అంతర్జాతీయ అవార్డు దక్కిందన్నారు. ఇంటర్నేషనల్ గౌరవ డాక్టరేట్ అవార్డు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ప్రకటించారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం సూర్య బ్యూరో:**



ఔ రెడ్డి జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఖానాపురం, వైరాలోని బ్రహ్మణపల్లి, ఏన్కూర్ లోని కేసుపల్లి, కాలనీ నాచారం గ్రామాలు, జూలూరుపాడు మండల కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ ఛార్జ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నేతలను కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, కార్పొరేటర్ షౌకత్ అలీ , ఎం.డి కుమార్, శీలంశెట్టి వీరభద్రం ,ఎస్.కె మక్బూల్, డివిజన్ మైనార్టీ నాయకులతో పాటు పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నాయకులు తాళ్లూరి హరీష్,సరిపూడి సతీష్, గోపి, రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్లు చిక్కారు

**ఖమ్మం సూర్య/తల్లాడ మేజర్ న్యూస్:**

ఎట్టకేలకు తల్లాడ రేంజ్ చంద్రుగొండ బీట్ పరిధిలోని బెండలపాడు అటవీ ప్రాంతంలో అడవి జంతువులను వేటాడేందుకు విదేశీతుపాకీతో సంచరిస్తున్న ఆరుగురు వేటగాళ్లు అటవీ శాఖ అధికారులకు చిక్కారు. అటవీశాఖ జిల్లా అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం రాత్రి 9 గంటల సమయంలో చంద్రుగొండ బీట్ అధికారులైన కె.వి.రామారావు,లావణ్య, నాగరాజు తమ సిబ్బందితో కలిసి కనిగిరి అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో భాగంగా గస్తీ నిర్వహిస్తుండగా బెండల పాడు అటవీ ప్రాంతంలో ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని తనిఖీ చేయగా సరజీవ్ అనే వ్యక్తి దగ్గర విదేశీ రైఫిల్, బుల్లెట్,వేట కత్తి దొరకడంతో విచారించగా వన్యప్రాణులు వేటకు వచ్చినట్లు అంగీకరించారని ఆయన తెలిపారు.హైదరాబాద్ కు చెందిన సురజీవ్ తో పాటు వెంకట శ్రీకాంత్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని



విజయనగరానికి చెందిన నారాయణరావు,వెస్ట్ గోదావరి కి చెందిన విజయ నాగరాజ్ వన్య ప్రాణుల వేటకు రాగా చంద్రుగొండ మండలానికి చెందిన మిథున్ కుమార్,సురేష్ అనే వ్యక్తులు వారికి సహకరించారని ఆయన తెలిపారు.వన్య ప్రాణుల వేటకు వచ్చిన ఆరుగురుపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడతామని, వారు ఉపయోగించిన వాహనాన్ని, ఉపయోగించిన సామాగ్రిని సీజ్ చేస్తామని సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు.

# మున్నేరు చెక్ డ్యాం వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం అర్బన్ మండలం ( కార్పొరేషన్ ) దానవాయిగూడెం మున్నేరు చెక్ డ్యామ్ వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్.ఆదివారం సాయంత్రం కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెం ఫిల్టర్ బెండ్లను, వాటర్ లెవెల్ ను పరిశీలించి అధికారులకు, ఇంజనీర్ లకు తగు సూచనలు చేశారు, కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింహారావు, ఇ ఇ మంగళపూడి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇ. ఇ. రంజిత్, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, అర్బన్ తాసిల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# కూసుమంచిలో ఉత్సాహంగా వినోద్ రావు ఛాయ్ పై చర్చ

మొదటి పేజీ తరువాయి

కేంద్రంలో ముచ్చటగా మూడో సారి మోడీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వానికి ఖమ్మం అండగా ఉండాలని, ఈ ఎన్నికల్లో ప్రజలు కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ గడ్డ రైతు బిడ్డగా తనకు వ్యవసాయం మీద సమగ్ర అవగాహన ఉన్నదనీ, తనను పార్లమెంటుకు పంపితే రైతు సమస్యలను పార్లమెంటులో ప్రస్తావనకు తీసుకొస్తానని చెప్పారు. కూసుమంచిలో వినోద్ రావు ఆగి తేనేరు సేవిస్తూ చిరు వ్యాపారులతో ముచ్చటించారు. మోడీ ప్రభుత్వం ఇస్తున్న 10,000 రూపాయలు, ముద్ర యోజన వంటి పథకాలు వారికి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక వ్యవస్థలో కీలమైన చిరు వ్యాపారులను రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా, మోడీ వారి పురోగతికి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని చెప్పారు. ఈ సమయంలో కాళ్లు లేని ఒక దివ్యాంగుడు వినోద్ రావుని ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. “మీ సేవా కార్యక్రమాలు తెలుసుకొని ఆనందించాను. మీ లాంటి వాళ్ళు తప్పకుండా గెలవాలి. మాలాంటి మద్దతు మీకే,” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మండల అధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు



# పాలేరు నియోజకర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గువ్వలగూడెం గ్రామంలో వి. అప్పారావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడులో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఎదులాపురం గ్రామంలోని మోసే బెతస్థ స్వస్థత మహాసభలకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శుభకార్యంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ సీనియర్ నేతలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ , సింగరేణి (కారేపల్లి ఎప్రిల్ 7) :** మండలంలోని సూర్య తండా గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో నూతన వధూవరులను, చందావత్ ఉమేష్-వీరమ్మలను, ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు బాబు, ఖమ్మం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు టోనీ,సింగరేణి సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, సూర్య తండా వార్డ్ నెంబర్ చందావత్ వినోద్,ఉసిరికాయలపల్లి సీనియర్ నేత బోడా సెట్ రామ్,ఎస్టీ సెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గూగులోత్ భీముడు నాయక్,వైరా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్,బసాపురం కాంగ్రెస్ నేత వీరు నాయక్,భాగ్యనగర్ తండా సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరలాల్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా గణేష్,గుగులోత్ నవీన్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా వకీల్సాబ్ ప్రచారం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న ఖమ్మం న్యాయవాది కటుకోజ్వల నాగేశ్వరరావు ఆదివారం నేలకొండపల్లి మండలం లో విస్తృతంగా ప్రచారం చేశారు.తనను గెలిపిస్తే చేయనున్న పనుల హామీల కలిగిన పోస్టర్ తో బైక్ పై విన్నూత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత విద్యా, వైద్యం, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కొత్తగూడెం లో ఎయిర్పోర్టు నిర్మాణం,రైతులకు గిట్టుబాటు ధర ను కల్పిస్తామని ప్రచారం చేస్తున్నారు.తమ ను ఆశ్వీరదించాలని కోరారు.

## పొలాల్లో రైతన్నలకు వినోద్ రావు పరామర్శ



**ఖమ్మం,(సూర్య బ్యూరో):** వ్యర్థ రాజకీయ ప్రేలాపనలు మాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కోరారు.ఆదివారం పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పర్యటనకు ముందు ఆయన ఖమ్మం రూరల్ పరిధిలో రైతులను, గీత కార్మికులను కలిసి మాట్లాడారు.సాగునీటి వసతి, గిట్టుబాటు ధరలు వంటి అంశాలు రైతులతో చర్చించారు. అంతకుముందు, ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వినోద్ రావు ని శాలువాతో సత్కరించారు. ఇక్కడి నుండి పాలేరు అసెంబ్లీ పర్యటన కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్, రూరల్ మండల అధ్యక్షులు బట్టు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్, జిల్లా కార్యదర్శి వీరభద్రమ్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి వంగూరి ఆనందరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ చింతిరియాల నాగభూషణం, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ జిల్లా పార్టీ నాయకులు, కన్నేటి కోటయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# సృజన జీవన సాఫల్య పురస్కారాలు

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 7, సూర్య న్యూస్**

ప్రముఖులకు ఉగాది పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని సృజన సాహితీ సమాఖ్య జీవన సాఫల్య పురస్కారాలను అందిస్తున్నట్లుగానే 2023,2024సంవత్సరాలకు సత్తుపల్లికి చెందిన ప్రముఖులు గంగుల బాబు, గాదె సత్యం లకు ఇవ్వనున్నట్లు సృజన నిర్వాహకులు ప్రకటించారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 సంవత్సరానికి గాను విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ సాహితీవేత్త గంగుల బాబుకు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. తెలుగు, కన్నడ భాషలలో ప్రావీణ్యంతో పాటు శాసన లిపిపై అవగాహన కలిగిన గంగుల బాబు గోదావరి పరివాహక ప్రాంతంలో తెలుగు భాషా వికాసంపై విస్తృత పరిశోధన చేసి డాక్యుమెంట్లు తయారు చేసారని అన్నారు.2024 సంవత్సరానికి సత్తుపల్లికి చెందిన ప్రముఖులు సామాజిక,ఆధ్యాత్మిక రంగాలలో విశిష్టమైన సేవలందించిన గాదె సత్యంకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇరవై ఏళ్ళపాటు సహకార సంఘం అధ్యక్షులుగా రైతాంగానికి సేవలందించి, ఆధ్యాత్మిక రంగంలో సత్యసాయి సేవా సమితి ద్వారా శాశ్వత మందిర నిర్మాణానికి విశేష కృషి జరిపారని గట్టె వాసు,రామకృష్ణ,ఆడమ్స్,నాగేశ్వరరావు,మధుసూదనరాజు తెలిపారు.

**సృజన జీవన సాఫల్య పురస్కారాలు అందుకొన్న ప్రముఖులు**

సృజన సాహితీ సమాఖ్యను స్థాపించిన తరువాత తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖ సాహితీ వేత్తలు,కవులు సత్తుపల్లి వేదికగా జీవన సాఫల్య పురస్కారాలు అందుకున్నారు.2010 సంవత్సరంలో తొలిసారిగా వరంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. 2017





సంవత్సరంలో వేద సాహిత్యవేత్త డాక్టర్ మసన చెన్నప్ప,పోటీ పరీక్షల తెలుగు సబ్జెక్టు నిపుణులు డాక్టర్ ద్వానా శాస్త్రి స్వీకరించారు.2018 సంవత్సరంలో కాళోజీ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి విఆర్.విద్యార్థికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ఉప కార్యదర్శి, కవయిత్రి డాక్టర్ కేతవరపు రాజ్యశ్రీలకు సంయుక్తంగా అందచేసారు.2019 సంవత్సరంలో ప్రముఖ న్యాయవాది, రచయిత గులాబీల మల్లారెడ్డి .2020 సంవత్సరంలో పత్రికారంగ ఉప సంపాదకులు, సత్తుపల్లికి చెందిన ప్రముఖ కవి నియోగికి,2021 లో ప్రముఖ వైద్యులు,రచయిత డాక్టర్ దామెర రాములుకు,2022 సంవత్సరంలో ప్రముఖ కవి,శాసన మండలి సభ్యులు గోరటి వెంకన్న కు హైదరాబాదులో అందచేసారు. ఇక 2023,2024 సంవత్సరాల ఉగాది జీవన సాఫల్య పురస్కారాలను పట్టణానికి చెందిన ప్రముఖులు గంగుల బాబు, గాదె సత్యంలకు సృజన సాహితీ సమాఖ్య సోమవారం అందజేశారు.

# బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కు జన నీరాజనం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాలేరు అసెంబ్లీ పర్యటన లో భాగంగా ఆదివారం నాడు తీర్థాల సంగమేశ్వర స్వామి టెంపుల్ లో పూజా కార్యక్రమాలు అనంతరం గొల్లపాడు, వెంకటాయపాలెం ఆరేకోడు తండా, ముత్తగూడెం లలో పర్యటించారు. ఆ గ్రామంలోఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను తాండ్ర వినోద్ రావు , జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి హారతి ఇచ్చి తాండ్ర వినోద్ రావు కు స్వాగతం పలికారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రానున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించారు. మోడీ సంకల్పించిన 400 సీట్లలో ఖమ్మం ఉండాలనీ, అందుకోసం కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.






## సూర్య కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు




**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (7) :**

మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గత పది హేను రోజులుగా పట్టపగలే వీధి లైట్లు వెలిగాయి. అట్టి విషయం పై కథనం ప్రచురించగానే గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పట్ట పగలు వెలుగుతున్న వీధిలైట్లు మరమ్మత్తులు చేపించి వీధి లైట్లు పట్ట పగలు వెలగకుండా రాత్రి వేళలో వెలిగే విధముగా మరమ్మత్తులు చేశారు.



## జూనియర్ డాక్టర్ గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్న శీలం వంశీ నరేందర్ రెడ్డి

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ శీలం జయలక్ష్మి వెంకట్రామిరెడ్డి దంపతుల చిన్న కుమారుడు శీలం వంశీ నరేందర్ రెడ్డి శనివారం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ తోపాటు (ఇంటర్న్ షిప్) జూనియర్ డాక్టర్ తన వైద్య విద్యను పూర్తి చేసి గ్రాడ్యుయేట్ పట్టాను తన తల్లిదండ్రుల సమక్షంలో అందుకున్నాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తను కుమారుడు చిన్ననాటి నుండి ప్రవేట్ పాఠశాలలో చదివి పదవ తరగతిలో పదికి పది పాయింట్లు సంపాదించి తన తండ్రి,తల్లి చెప్పిన మాట నీవు డాక్టర్ కావాలని మా కోరిక అన్న మాట ప్రకారం ఇంటర్లో బైపీసీ తీసుకొని ఒకవైపు నీట్ కోచింగ్ తీసుకుంటూ మొదటి ప్రయత్నంలోనే ఆల్ ఇండియా లెవెల్ లో 20 వేల ర్యాంకు, స్టేట్ లెవెల్ లో మంచి ర్యాంకు సాధించి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 2018లో ఫ్రీ సీటు సాధించి ఈనాడు డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంలో తన కుమారుడికి విద్యను నేర్పిన, గురువులకు, తోటి విద్యార్థినీ విద్యార్థులకు, స్నేహితులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# భక్తరామదాసు సర్వీస్ సోసైటీ సేవలు విస్తృతం చేస్తాం

## సోసైటీ నూతన పాలకవర్గం ప్రమాణాస్వీకారం





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

భక్తరామదాసు సర్వీస్ సోసైటీ సేవలు మారుమూల గ్రామాలలో విస్త్రుతం చేసేందుకు కృషి చేస్తానని నూతన సోసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నూతన కమిటి ని ఎన్నుకున్నారు, అధ్యక్షుడు గా పొన్నగాని శ్రీనివాస్రావు,ప్రధాన కార్యదర్శి గా తెల్లగొర్ల చిన్న లింగస్వామి,ఉపాధ్యాక్షులు జీ.వెంకటరమణగుప్తా,జీ. వెంకన్న,కొత్త రమేష్, సహాయ కార్యదర్శిలు కె.వీ.చారి,డి.లక్ష్మణావు, వాసం లక్ష్మయ్య, కోశాధికారిగా దండా రవీంద్రబాబు,ఉప కోశాధికారి గా తిరపయ్య 10 మంది గౌరవసలహాదారులు,15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోసైటీ ని మరింత బలోపేతంచేసేందుకు కమిటీ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఎన్ ఆఎన్ఐ లకు సొసైటీ సభ్యత్వము అందించారు. ఈ కార్యక్రమంలో రైల నరసింహారెడ్డి, పాలడుగు పూర్ణాచందర్ ప్రసాద్, వి భాస్కరరావు, ఎలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు దాహార్తిని తీర్చిన ఎస్సై కె.వెంకటేష్

## రణా ఆవరణంలో వానరాలకు తాగునీరు ఏర్పాటు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

వియ్యం బంజర ఎస్సై కె. వెంకటేష్ మూగజీవాల దాహార్తిని తీర్చి మానవత్వం చాటుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు. రోజు రోజుకు ఎండలు ముదిరి బానుడు ఎండల మంటలు మండిస్తున్నాడు. తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరగడంతో మనుషులతో పాటు మూగ జీవాలు సైతం ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. వేసవి తాపానికి మనుషులు శీతల పానీయాలు, పళ్ళ రసాలు, చెరుకు రసాలు, బోండాలు ఇతర ద్రవపదార్థాలు తీసుకొని సేద తీరుతున్నారు. జంతువులు, వన్యప్రాణులు, పక్షులు దాహార్తిని తీర్చేందుకు జంతు ప్రేమికులు అక్కడక్కడ తమ వంతుప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి ప్రయత్నమే వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్లో ఆవిష్కృతమై ఆదర్శంగా నిలిచింది. ఎండల వేడికి కోతుల దాహార్తిని తీర్చేందుకు వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కే. వెంకటేష్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో తాగు నీటిని ఏర్పాటు చేశారు. అలా ఏర్పాటు చేసిన నీటిని తాగుతూ వానరాలు దాహార్తిని తీర్చు కుంటున్నాయి. వీఎంబంజర్ ఎస్సై వెంకటేష్ మూగ జీవాల పట్ల ప్రేమను చూపి ఆదర్శంగా నిలిచారు. ప్రతి రోజు సాధారణంగా పోలీస్ స్టేషన్ వైపుకి వచ్చే వానరాలు ఎస్సై వెంకటేష్ ఏర్పాటు చేసిన నీళ్ళను తాగి దాహం తీర్చుకుంటున్నాయి. కోతులు దాహం తీర్చుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో మూగ జీవాలకు దాహం తీర్చటం కోసం నీళ్ళను ఏర్పాటు చేసిన ఎస్సై వెంకటేష్ ను జంతు ప్రేమికులు అభినందనలు తెలుపుతున్నారు.

# చంద్రాయపాలెం ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 7, సూర్య న్యూస్**

మండల పరిధిలోని బుగ్గపాడు ,చంద్రయపాలెం, ఘటన పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గిరిజనులపై విరుచికుపడటంతో భూ సమస్య వెనక్కిపోయి పోలీసులు గిరిజనుల మధ్య గొడవగా మారిందని, భూ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, చంద్రయ్యపాలెం ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని వన సంరక్షణ సమితి పథకాన్ని రద్దు చేయాలని, గిరిజనులు, గిరిజన మహిళలపై దురుసుగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేసి జైలు నుంచి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.గిరిజన శాఖ మంత్రిగా సీతక్క సంఘటన స్థలాన్ని గ్రామాలను పర్యటించి గిరిజనుల న్యాయం చేయాలని గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు కోరారు.చంద్రయపాలెం ఘటనలో 38 మంది మహిళలు, 26 మంది పురుషులు ,ముగ్గురు మైనర్లపై కేసులు నమోదు చేశారని వారు ఆదివారం జరిగిన సమావేశంలో తెలియజేశారు.ఈ సమావేశంలో ఎన్ నారాయణరావు పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి, కూకలకుంట రవి ఉపాధ్యక్షులు, రవీంద్ర రాష్ట్ర కోశాధికారి, జక్కుల బాలయ్య ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్, డి శిరీష గుమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు, జి ఉదయ రాఘవేంద్ర జిల్లా కోశాధికారి, దుర్గా రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, పివి రమణ, వెంకటేష్, రాయల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున పలు సేవా కార్యక్రమాలు






**వైరాసూర్యమేజర్ న్యూస్:**

పుట్టినరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. స్థానిక బాలాజీ టవర్స్ నందు కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన లిక్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు క్లబ్ ఫస్ట్ లయన్ లేడీ శ్రీమతి సరిత పుట్టినరోజును పురస్కరించుకొని మోటమర్రి కి చెందిన జ్యోతి కి కుట్టు మిషన్ అందజేయడంతో పాటుగా, రోడ్డు పక్కన జిలేబి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న జగదీష్ కు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును అందజేసిన అనంతరం వృద్ధాప్యంలో ఉన్న నిరుపేద మహిళకు చీరనుఅందించిన సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడినారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న పెనుగొండ ఉపేంద్రరావు వృత్తితో పాటుగా ప్రవృత్తిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందించడం చాలా అభినందనీయమని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు జియంటి.కో-ఆర్డినేటర్ యు. శ్యాంబాబు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, మాదినేని సునీత ,కట్ల సురేష్, తాడికొండ రాము, మరికంటి రాంగోపాల్, నంబూరు శ్రీనివాసరావు, కొమిరి శెట్టి శ్రీధర్, చెరుకూరి శ్రీనివాసరావు, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత, మిట్టపల్లి శ్రీనివాసరావు, పెనుగొండ రిసీవర్ష, చారుగుండ్ల కరుణాకర్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

# రక్తదాన శిబిరంవిజయవంతం

## ప్రారంభించిన చిన్నారి పాపగంటి అక్షర.

**వైరాసూర్యరూరల్ న్యూస్:-**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధు విద్యాలయం విద్యార్థిని పాపగంటి అక్షర రిబ్బన్ కట్ చేసి రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతో సహా మొత్తం 30 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. ఎండాకాలం సీజన్ లో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, జి.వి.రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణా కుమారి, పులి కృష్ణార్జునరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, సూతకాని ప్రేమ్ చంద్, పాపగంటి శృతి, పాపగంటి వేంకటేష్, ముగ్గు సందీప్, ఈలప్రోలు ప్రశాంత్, దోబ్బల సురేష్, సురబి వాసు, దేవరకొండ రఘురామ్, కమల్, అయ్యప్ప, మాగంటి సునీల్, వెల్పుల మారుతిరావు, శివకోటి విశ్వాస్ తదితరులు





# వైభవంగా పెద్దమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవం..

**-భక్తిశ్రద్ధలతో నిప్పుల గుండా ప్రవేశం..**
**-మహా అన్నదానం ఏర్పాటు..**
**-అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తిన భక్తులు..**









అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆదివాసీలు ఆరాధ్య దైవంగా కొలిచే పెద్దమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవాన్ని రాజపురం గ్రామంలో ఆదివారం నాడు వైభవంగా జరిగింది. మండల పరిధిలోని రాజపురం గ్రామంలోని ప్రధాన రహదారి ప్రక్కనే వున్న పెద్దమ్మ తల్లి దేవాలయం వారం రోజులు నుండి జనంతో ఎంతో సందడిగా మారింది. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జాతరకు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ జాతరకు కుల,మత సంబంధాలు లేకుండా గ్రామంలో వున్న వారందరూ కళ్యాణ మహెూత్సవానికి ముందు ఒక రోజు ముందు శుక్రవారం రాత్రే సరువులు(చంద్ర చెట్లు) దూర ప్రాంతాలకు వెళ్లి ఆ చెట్లు వేళ్ళతో సహా తొవ్వుకొని ట్రాక్టర్ లో గ్రామానికి తీసుకు వచ్చి గ్రామంలో గల పెద్దమ్మ చెరువు సమీపంలో ఉంచి శనివారం సాయంత్రం పోతురాజును, ఆ సరువులు(చంద్ర చెట్లు) దగ్గరకు తీసుకుపోయి గ్రామంలో ఊరేగింపు చేసి ఆదివారం తెల్లవారుజామున సరువులుని కాల్చి ఎర్రటి అగ్ని గుండంగా తయారు చేస్తారు. అనంతరం పెద్దమ్మ తల్లి కళ్యాణన్ని పూజారి ఓ చిన్న పిల్లవాడి చేతులు మీదగా,నూతన వస్త్రాలు ,పసుపు ,కుంకుమలతో తలంబ్రాలతో కళ్యాణం ఘనంగ నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులు అగ్ని గుండ ప్రవేశం చేసి నిప్పులు పై నడుచుకుంటూ భక్తిని చాటుకున్నారు. కళ్యాణం అనంతరం అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులూ తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీలు మాట్లాడుతూ గ్రామంలో కుల మతాలకు అతీతంగా ఆలయానికి రావడం అన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇవ్వడం ఆలయ అబివృద్ధికి తోడ్పడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆలయంలో ఎన్నడూ లేని విధంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 1500 మంది భక్తులు అన్నదానం చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జయ్య, కన్నయ్య,రాఘవులు, చిన ముత్యం, రాములు, నాగయ్య, గోపాల్, సీతయ్య,రంగ, సాయి, వెంకటరమణ, ముత్తమ్మ, శుశీల తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణీ

బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలో సారపాకలోని సాజిదా మసీదులో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఈద్ కిట్లను ఆదివారం బాధ్యులు పంపిణీ చేశారు. తొలుత జమాతే ఇస్లామిక్ హిందూ వక్తలు మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూలస్తంభాల్లో నాల్గవదని, జకాత్ అనగా శుద్ధి తన ఆదాయాన్ని శుద్ధి చేసుకోవడమన్నారు. ఆదాయంలో కొంత భాగాన్ని నిరుపేదలకు సహాయం చేసి తమ సంపదను ధార్మికం చేసుకోవడమన్నారు. జమాతే ఇస్లామిక్ హిందూతో పాటు ఐటీసీ పీఎస్ పీడీ కు చెందిన ముస్లీం ఉద్యోగులు కూడా కొంత సహాయం అందించారన్నారు. గత పదిహేనేళ్లుగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హిందూ పట్టణ కమిటీ అధ్యక్షులు ఇషాక్, ప్రధాన కార్యదర్శి జహీర్ పాషా సభ్యులు షేక్ అబ్దుల్ సలీం, బాషరత్, నాగూర్ వలి సైదుద్దీన్, సిలార్, పాషా తదితరులు పాల్గొన్నారు.



## జగన్ మళ్లీ సీఎం కావాలని భద్రాద్రికి యువకుల పాదయాత్ర




బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) – ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరొకసారి సీఎం కావాలని కోరుతూ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన సుమరు 150 మంది యువకులు, గ్రామస్థులు ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి పాదయాత్రగా చేరుకున్నారు. ఈ సందర్భంగా యువకులు, స్థానిక గ్రామస్థులు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి జగన్ ఎంతో కృషిచేస్తున్నారని,అలాంటి నేత మళ్లీ సీఎం అయితే ఏపీ అభివృద్ధిలో ముందుంటుందన్నారు. పాదయాత్రగాభద్రాచలం వెళ్లి శ్రీసీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాలకు చెందిన యారం వెంకట్ రెడ్డి, సోము నరసింహారెడ్డి, సానికొమ్ము రామచంద్ర రెడ్డి, గాదె వెంకటరెడ్డి, సానుకొమ్ము శంకర్ రెడ్డి, ఎక్కంటి సురేష్ రెడ్డి ,యారం పున్నారెడ్డి, యారం వెంకటరామిరెడ్డి ,లోక్ రెడ్డి సాత్విక్ రెడ్డి, మారం సుబ్బారెడ్డి, దారం అనిల్ రెడ్డి, మెట్టు నాగిరెడ్డి, వీరారెడ్డి, జితేందర్ రెడ్డి, బాల శేఖర్ రెడ్డి, మారం సంజీవరెడ్డి, బాదం రామకృష్ణారెడ్డి, తిరుమలగిరి ప్రవీణ్, మనోజ్, యువకులు, గ్రామస్థులు, జగన్ అభిమానులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నియోజవర్గ స్థాయి క్రికెట్ పోటీలు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో అంకంపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అశ్వరావుపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్వర్గీయ సోయం దిలీప్ కుమార్ తల్లిదండ్రులు సులేమాన్ మంగ, గాజుల అప్పారావు తనయుడు పవన్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి క్రికెట్ టోర్నమెంటును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్లోని మొదటి మ్యాచ్ ను నాగుపల్లి వర్సెస్ మందలపల్లి టీం లకు మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలోనే ప్రారంభించిన టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, నియోజవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తనయుడు జారే శ్రీకాంత్, ఎంపీపీ సోయం ప్రసాద్, యువ నాయకుడు పైడి సాయికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, మాజీ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి.. మండల నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, యాదవ సంఘం నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, మండల నాయకులు వాసం శ్రీనివాసరావు, కాకా వెంకటేశ్వరరావు,ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సీఐ రాజు వర్మ

**–వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం..**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–సమాజ సేవలో స్వచ్ఛందగా సంస్థలు, దాతలు సేవలు అందించాలని చర్ల సిఐ రాజు వర్మ అన్నారు. మండల కేంద్రంలోని శాంతి భవనంలో ధనుకొండ నరసింహారావు మాస్టారు అనసూయమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ధనుకొండ చిన్నారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని మంచినీరు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా సమాజ సేవలో పాల్గొని సేవలందించాలన్నారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటుచేసి బాటసారుల దాహార్తిని తీర్చటం శుభ పరిణామం అన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ చైర్మన్ నీలి ప్రకాష్ ధనుకొండ చిన్నారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల ఎస్సై సూరి, పోలీస్ సిబ్బంది మీకోసం మేమున్నాం సహాయక కమిటీ సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట సెంటర్లో చలివేంద్రం ప్రారంభం

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని ఎర్రగుంట ప్రధాన సెంటర్లోని బస్టాండ్‌లో ఆదివారం తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల రమణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో బాటసారులు , ప్రయాణికులు, ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎర్రగుంట సెంటర్లో తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేముల నారాయణ, తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు గూడ రాము, చందావత్ రాము, బి సౌజన్య, ఎన్ స్వాతి, బి లాలయ్య, కే గోపాల్, టి శేఖర్, షేక్ సుభాని, ఖాసిం, తుమ్మల శివ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కష్టకాలం లో పార్టీకి అండగాఉంటా!

- రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్
- ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం
-మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్
-పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.
-తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారు
-ఆరు గ్యారెంటీల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
-రైతులకు 25వేల నష్టపరిహారం తో పాటుగా వరి పంటకు రూ. 500 బోనస్ ఇవ్వాలి.
- ప్రజలను, రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్
-పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం..
-ఎంపీ నామ నాగేశ్వరరావు
-జూలూరుపాడు మండల బీ.ఆర్.యస్ పార్టీ సన్నాహక సమావేశం
-పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎంఎల్సీ తాతా మధుసూదన్





జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడతానని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. ఆదివారం జూలూరుపాడు మండల కేంద్రం లో పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ , జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని, తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు రూ 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వరి పంటకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని, అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత



కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు. అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, జడ్పీటీసీ కళావతి , నాయకులు యల్లంకి సత్యనారాయణ , చావా వెంకటరామరావు , పొలదాసు కృష్ణమూర్తి , లకావత్ గిరిబాబు, దుద్దుకూరి నాగేశ్వరరావు, కృష్ణప్రసాద్ ,రామ్మూర్తి , మోదుగు రామకృష్ణ, రెడ్డిబోయిన రాము సహ పలువురు ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ నిధులను నిరుద్యోగ ముస్లీంలపై ఖర్చు పెట్టాలి

**–మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా**



కొత్తగూడెంటౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు నిరుద్యోగ ముస్లీం యువతపై ఖర్చు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రంజాన్ తోఫాలకు, ఇఫ్తార్ నిధుల కొరకు ప్రతి ఏటా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.50 కోట్ల నిధులని కేటాయించటం జరుగుతుందని, ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా నిధులు ఖర్చు చేసే పరిస్థితి లేనందును ఆ నిధులతో ప్రతి నియోజకవర్గంలో ముస్లీం యువతకు కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసి, ఋణాలు అందుబాటులో తేవాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాల వల్ల నిజమైన లబ్దీదారులకు న్యాయం జరుగకపోవటంతో పాటు పథకం నీరుగారిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందుల నిధులను నిరుద్యోగ ముస్లీం యువతపై ఖర్చు చేసి వారికి ఉపాధి అవకాశాలి కల్పించాలని కోరారు.

## నామ వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)– మండలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నామ వెంకటేశ్వర్లు కొద్దిరోజులక్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారంవారి దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిన ఎంపిటీసి గణేష్

- తాజామాజీ సర్పంచి మంగమ్మతోపాటు మరో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక
- ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సాధిద్దాం
-ఎమ్మెల్యే కూనంనేని



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి ఎంపిటిసి మూడు గణేష్ ఆదివారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు. ఎంపిటిసి గణేష్‌తోపాటు కోమటిపల్లి గ్రామానికి చెందిన రాంచందర్, గణేష్ రామచంద్రు, ప్రశాంత్, రాంబాబు, రమేష్, రాజ, భూక్య రాజేష్ హరి, మోహన్, నగేష్, నరేష్, శంకర్ తదితరులు సిపిఐలో చేరినవారిలో ఉన్నారు. గ్రామంలో జరిగిన సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశం సందర్భంగా వీరు పార్టీలో చేరారు. వీరికి కూనంనేని పార్టీ కండువాను కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. సీతంపేట గ్రామంలో జరిగిన పార్టీ పంచాయతీ స్థాయి సమావేశం సందర్భంగా సీతంపేట తాజామాజీ సర్పంచ్ లావుడియా మంగమ్మ, గ్రామస్తులు గోపి, ప్రసాద్ చౌహాన్, రాజీవ్, హీరాలాల్ లక్ష్మి, మంగ్య, ఉపేందర్, శ్రీను, శ్రీదర్, మల్లాచారి, నరసింహా చారి, దండు సురేష్ బొద్దు కేశవరావు, నరిగద్దె నవీన్స గడ్డం రాములు తదితరులు సిపిఐలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకత్వ లక్షనాలు ఉన్న వ్యక్తులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం ద్వారా అదేవిదంగా వారి సమస్యలను పరిష్కరించాలని తద్వారా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో తనపై నమ్మకంతోనే ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి నమ్మకానికనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్‌కెసాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దను, కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎంసిటిసి భూక్య పద్మావతి, నాయకులు తాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రెండు నెలలు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలి







**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )–రానున్న రెండు నెలలు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులకు సూచించారు. ఆదివారం మండలపరిధిలోని తోగూడెం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రిడ్ నుంచి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి శు ద్ధి ప్రక్రియలోని దశలను పరిశీలించారు. వేసవి కాలం ప్రతీ ఇంటికి నల్లానీరు చేరేలా చర్యలు తీసుకోవా లన్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సర ఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే రెండు నెలలు చాలా కీలకమని నీటి సరఫరా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని, మిషన్ భగీరథ ఏ ఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుంచి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు బావులు, బోర్లు ద్వారా నీళ్లు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి చుట్టూ క్లోరినేషన్ చేయాలని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ ఇంజనీర్ లు , పాల్వంచ ఎమ్మార్వో, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పోడు భూముల జోలికొస్తే సహించేది లేదు

**-కందకాల పేరుతో పోడు భూములను లాక్కోవడం సరైంది కాదు**
**-పోడు సాగు దారులు పై ఆటవిశాఖ దౌర్జన్యాలు నిలిపి వేయాలి**
**-లేకపోతే పోడు పోరుకు సిద్ధం**
**-సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య.**





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఒకవైపు ఎన్నికలకోడ్ మరోవైపు పోడు భూముల్లో ఆటవిశాఖ ట్రెంచ్ లతో గిరిజనుల ను భయాందోళనకు గురిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారని సీపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య అన్నారు. ప్రభుత్వం పోడు సాగుదారుల జోలికి వెళ్లొద్దని వారి సంక్షేమానికి అనేక పథక రచనలు చేస్తుంటే ఆట విశాఖ అధికారులు దానికి విరుద్ధంగా పోడు సాగు దారుల సర్వే చేసిన భూముల్లో కందకాలు తీయడం సరైంది కాదని అన్నారు జిల్లా వ్యాప్తంగా పోడు సాగుదారుల భూముల్లో ఆటవిశాఖ అధికారుల దౌర్జన్యాలు అంతకంతకు పెరుగుతున్నాయని పోడు భూముల్లో కందకాల పేరుతో దౌర్జన్యాలు ఆపకపోతే గిరిజన పోడు సాగుదారుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు పోడు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికి ప్రధాన జీవనాధారం పోడు భూములేనని అలాంటి పోడు భూముల్లో వ్యవసాయం చేసుకోకుండా ఆటవిశాఖ అధికారులు ఆటంకాలు సృష్టిస్తున్నారని పోడు భూములను స్వాధీన పరుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మండల పరిధిలోని పెద వెంకటాపురం లో గిరిజన పోడు రైతులు సాగు చేసుకున్నటువంటి భూములలో అటవీ శాఖ అధికారులు ట్రెంచ్ లు వేయడం సరైన పద్ధతి కాదని ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవించే గిరిజన రైతులను ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఇబ్బందులకు గురి చేయడం అభయారణ్యం నెపంతో గిరిజనుల గృహాలను కూల్చివేసి వారిని నిలువ నీడ లేకుండా నిర్వాసితులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా అమాయక గిరిజన రైతుల పై ఆటవిశాఖ దౌర్జన్యాల తక్షణమే నిలిపివేయాలని దీనికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేయాలి

**-టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ,కూసన వీరభద్రం**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసుకోవాలని టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ,కూసన వీరభద్రం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడారు. టీబీజీకేఎస్ సభ్యత నమోదును కార్మిక సోదరులు అందరు కూడా తీసుకోవాలని టీబీజీకేఎస్ రికాగ్నైజ్ యూనియన్‌గా ఉన్నప్పుడు కార్మికులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అనేకం చేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో కూడా కార్మికులకు సంక్షేమం కొరకు పని చేస్తామని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు గడప రాజయ్య, ఆంజనేయులు,విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, తిరుపతి, సూరిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతి



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలం లోని ఇల్లందు క్రాస్ రోడ్ ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మధ్యాహ్నం మృతి చెందారు. అక్కడ చూసిన స్థానికులు కొందరు పోలీసులు సమాచారం ఇచ్చారు. మృతదేహానికి కొత్తగూడెం ఆస్పత్రికి పోస్టుమార్టం తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణి



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– తాండ్ర నారాయణరావు టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు ఆదివారం పంపిణీ చేశారు. సుమారు 100 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపాను ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి కొత్తగూడెం ప్రాంతంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను టిఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు పంపిణీ చేస్తున్నారన్నారు. పాల్వంచ పట్టడానికి చెందిన తాండ్ర వెంకటేశ్వరరావు గత నాలుగు సంవత్సరాల నుండి విద్యాభివృద్ధి కోసం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కరోనా టైంలో కొత్తగూడెం ప్రాంతంలో లక్షల ఖరీదైన నిత్యవసర వస్తువులను కూడా పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల్లో ఇంకా 1000 కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేస్తామని తాండ్ర నాగబాబు తెలియజేశారు.



## పాల్వంచ కళా పరిషత్ ఉగాది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ కళాపరిషత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉగాది సంబరాల గోడపత్రికలను కమిటీ సలహాదారులు కొత్త వెంకటేశ్వర్లు (మెక్), గౌరవ అధ్యక్షులు డాక్టర్బిక్కసాని సుధాకర్ రావు లు ఆదివారం ఆవిష్కరించారు. పాల్వంచ పట్టణంలోని గణేష్సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభకు పాల్వంచ కళా పరిషత్ ప్రధాన కార్యదర్శివేముల కొండలరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పాల్వంచ కళాపరిషత్అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, డాక్టర్ నామా బుచ్చయ్య మాట్లాడుతూ పాల్వంచపట్టణంలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహించనున్నఉగాది ఉత్సవాల్లో పట్టణ ప్రజలు, కళాకారులు, కళా అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొనిఉగాది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మూడురోజుల పాటు రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఎంతో పేరుగాంచిన కళాకారుల చే సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద, కూచిపూడినృత్యాలు, ఫైర్ డాన్స్ తో పాటు ప్రముఖ అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు సిల్వర్ స్టార్మిమిక్రీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి కమిటి మాజీఅధ్యక్షుడు మహీపతి రామలింగం, ఉగాది కమిటి సభ్యులు చలవాది ప్రకాష్, గొర్రెపాటి రమేశ్, టీ.లింగమూర్తి, ముగిది శ్రీనివాస్, బోను లక్ష్మీనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ జీ.., హమ్ ఆప్ కా పరివార్ హై

**-మాదిగలకు ఇంత అన్యాయమా???**

**-మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ముఖ్యమంత్రి రేవంత్ జీ, రాష్ట్రంలోని మాదిగలందరూ ఆప్ కా పరివార్ హై...మాదిగలకు నాయ్యం చేయాలని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని విలేకర్లతో జోగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 80 లక్షలుగా అతి పెద్ద కులంగా ఉన్న మాదిగలకు పార్లమెంట్ స్థానాలలో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఇంత అన్యాయమా చేటారని ప్రశ్నించారు. కనీసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక అసెంబ్లీ స్థానం కూడా మాదిగలకు ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల అంతరం మాదిగలను ఓటు బ్యాంక్ గానే చూస్తారా అని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవులు మాదిగ జనాభా దామాషా ప్రకారం ఇస్తారా...ముఖ్యమంత్రి తుక్కుగుడాలో ప్రకటించిన 5వ న్యాయం సామాజిక న్యాయం పాటిస్తారా లేక ఒక్క వర్గానికే న్యాయం చేస్తారా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ,మాదిగలకు సామాజిక న్యాయం చేస్తారని, మాదిగలకు రావలసిన వాటాను కల్పిస్తారని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పత్రిక ముఖంగా కోరారు.



# కారు దిగి హస్తం గూటికి భద్రాచలం ఎమ్మెల్యే

**-సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ కు మరో ఎదురు దెబ్బ**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బరాస కు ఏకైక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు**
**-కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ కి అంటి ముట్టనట్టు వ్యవహరించిన తెల్లం**
**-పార్టి కండువా కప్పిన కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి.**
**-తుక్కుగూడ ప్రజా సభలో సైతం పాల్గొన్న డాక్టర్ తెల్లం వెంకట్రావు.**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ భరాస పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో గులాబీ పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే కారుదిగి హస్తం గుడికి చేరుకున్నారు.ఇన్ని రోజులుగా కాంగ్రెస్ నేతలతో టచ్ లో ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎట్టికెలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పదికి పది ఎమ్మెల్యే స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోచే ర్చుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం నుండి టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు 8 స్థానాలు కాంగ్రెస్ విజయం సాధించగా కొత్తగూడెం నియోజకవర్గం మిత్రపక్షమైన సిపిఐ అభ్యర్థిగా కూన%శీ%నేని సాంబశివరావు విజయం సాధించారు. మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంది.రాజకీయ గురువు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుసరుడుగా పేరున్న డాక్టర్ తెల్ల వెంకటరావు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ ఆశించగా ఆఖరి క్షణం వరకు టిక్కెట్టు రాదని తెలుసుకున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొన్ని రోజులకే టిఆర్ఎస్ పార్టీలో చేరారు.గులాబ్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదములతో ఎమ్మెల్యే టికెట్ తీసుకొని భద్రాచలం నుండి పోటీ నిలిచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పొదెం వీరయ్య పై తెల్లం వెంకట్రావు గెలుపొందారు. హైదరాబాదులో ఆదివారం కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.టిఆర్ఎస్ పార్టీ పరలోభాలకు లొంగిపోకుండా మొదట నుండి పార్టీని నమ్ముకుని ఉన్న ఎమ్మెల్యే పోదాం వీరయ్య ఉన్నాడని ఆలోచనతో మళ్ళీ కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు. తెల్లం టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు డబల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ వెంకట్రావు హాజరైయ్యారు. ఇక్క డ నుండి మణుగూరు ప్రజా దీవెన సభలో కూడా సైతం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొనడం జరిగింది. తెల్లం వెంకట్రావు భద్రాచలంలో గెలవడానికి కూడా పొంగులేటి సహాయం కూడా ఉందని ఖమ్మం జిల్లాలో పెద్ద చర్చ జరుగు తు న్నట్లుసమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ పరిణామాలు ఒకవైపు భద్రాచలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా పొదెం ఓడిపోయారు.మాజీ ఎమ్మెల్యే కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య కు మంత్రి ఇచ్చి ,ఎమ్మెల్సీగా తీసుకోవాలని పెద్ద ఎత్తున భద్రాచలంలో అభిమానులు కార్యకర్తలు ర్యాలీలు నిరసనలు చేసినప్పటికీ చేసినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం కేబినెట్ హోదా కల్పించి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఇచ్చారు.తరువాత తెల్ల%శీ% వెంకటరావు కు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కాంగ్రెస్ పార్లమెంటు నియోజకవర్గం నియోజకవర్గ సంబంధించిన సమావేశాల్లో కూడా కాంగ్రెస్లో జాయినింగ్ కాకుండ కూడ అనధికారకంగా పార్టీ సమావేశాలలో పాల్గొనేవారు.ఆదివారం అధికారకంగా తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి ఆహ్వానించారు .ఏమైనా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విజయం సాధించిన ఎమ్మెల్యే పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరడం గులాబీ పార్టీకి కష్ట కాలమే అంటూ రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు.

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా వివరణ**

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అనే విషయం పై లీగల్ గాచర్యలు తీసుకోవడానికి గులాబీ పార్టీ నేత కెసిఆర్ కేటీఆర్ దృష్టికి తీసుకొని వెళ్లిన తర్వాత వారి అభిప్రాయం మేరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో తీసుకుంటామని తెలిపారు.ఎవరంటూ ఉన్నారో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని కలిసి తెల్లంపై స్పీకర్ కు కూడా ఒక వినతి పత్రము ఇవ్వడానికి సిద్ధమవుతున్నామని ఆయన తెలిపారు.వెంకట్రావు పై పార్టీలో చర్చిస్తున్నట్లు చెప్పారు. దీనిమీద టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నాడా, కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారా, క్యాడర్ కూడా ఇంతకాలం సంసిద్ధం గానే ఉన్నారని ఆయన తెలిపారు.

## రేగా మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి

**- కర్మఫలం రేగాను వెంటాడింది**
**-తుక్కుగూడ జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**
**- కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాధం**

పినపాక,సూర్య (మేజర్ న్యూస్) -ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిందని, పొంగులేటి శబదం నేడు నిజమయిందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం అన్నారు.ఆదివారం పినపాక మండలం ఈ.బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శబదం చేసిన విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరంటే ఒక్కరిని అసెంబ్లీ గేటు తాకానివ్వను అనే మాటను సంపూర్ణం చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక్కగాని ఒక్క ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నుండి తెల్లం కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు



తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వెయ్యాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, రేగా కాంతారావు మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఉందని ఎద్దేవా చేశాడు. ఆనాడు మీరు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళినప్పుడు మీకు ఏ పార్టీ అనర్హత వేటు వేశారని అసలు మీరు మీపై అనర్హత వేటు వేసుకునే దుస్థితికి తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానన్నారు. కర్మఫలం ఎప్పటికీ తిరిగి వెంటాడుతుందని ఆనాడు మీరు చేసిన కర్మఫలం నేడు పినపాక ప్రజలు మీకు ఆ కర్మ ఫలితాన్ని రుచి చూపించారని, ఇకనైనా మీ పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జన జాతర సభ ఇంతలా విజయవంతం అయినందుకు ఓర్వలేక ఇలా మాట్లాడడం తగదని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి పై మంత్రులపై ఎమ్మెల్యేలపై నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇక్కడ ఊరుకోవడానికి ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని లేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.టి పి సి సి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అచ్చునవీన్, మండల ఉపాధ్యక్షులు అత్తె లక్ష్మణ్, జరుపుల రాము, కల్తీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లం వెంకటరావు పై అనర్హత వేటు వేయాలి

**-స్పీకర్ కి ఫిర్యాదు చేస్తాం**
**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా**



పినపాక,సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పై అనర్హత వేటు వేయాలని, త్వరలోనే స్పీకర్ కి ఫిర్యాదు చేయనున్నామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో0 అయన మాట్లాడారు. బి ఆర్ ఎస్ పార్టీ పై ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన వెంకట్రావు పార్టీ మారుతున్నా సమయంలో తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు హాజరుకావడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు.అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా ముందుకు వెళతామని, లేదంటే కోర్టులోనే తేల్చుకుంటామన్నారు.తమ పార్టీ బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరడం పార్టీ వ్యతిరేక వ్యతిరేక చర్యలు క్రిందకే వస్తుందన్నారు. తెల్ల వెంకట్రావు రాజీనామా చేసి పార్టీ మారాలని, లేదంటే స్పీకర్ అనర్హత వేటు వేయాలని పేర్కొన్నారు. ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరుతున్న ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండని అని పిలుపునిచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభుమానులు పాల్గొన్నారు.

## శాసనసభ లో డా,తెల్లం వెంకట్రావు సభ్యత్వం రద్దు చేయ్యాలి

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- సిగ్గు విడచి తెల్లం వెంకట్రావు కు డబ్బు ఆశ చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం కొనడటం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. ఆదివారం భద్రాచలంలో రెడ్డి సత్రం లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.శాసనసభ లో తెల్లం వెంకట్రావు సభ్యత్వం సుప్రీం కోర్టు తీర్పును పరిగణం లోకి తీసుకొని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తెల్లం వెంకట్రావు కి చీము నెత్తురు ఉంటే కాంగ్రెస్ లో చేరేవాడు కాదని భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో మండల పార్టీల పదవుల మారుస్తామని తెలిపారు.మాపై నమ్మకం ఉంచి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యేగా ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.వేలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమాన%శీ%తో భద్రాద్రి ప్రజల ఆశీస్సులతో టీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజక వర్గం గెలిపించి కుందని, ప్రజలు టీఆర్ఎస్ పార్టీ తరపున డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలిస్తే ఇక్కడ పట్టణ అభివృద్ధి జరుగుతుంది అని భావించి ఆయనను గెలిపించారన్నారు. భద్రాద్రి ప్రజల తీర్పును ఈరోజు ఎమ్మెల్యే గా గెలిచి అవహేళన చేసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు మీటింగ్ అయినా 24 గంటల కాకముందే డాక్టర్ తెల్లం వెంకట్రావు నీ కొనుగోలు చేసిన నీచమైన సంస్కృతి కాంగ్రెస్ పార్టీ దే అని ధ్వజమెత్తారు. భద్రాద్రి ప్రజలు నమ్మి టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే శాసన సభ్యులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తన వ్యక్తి గత స్వలాభం కోసం వేలాది మంది ప్రజలు అభిమానుల ను మోసం చేశాడన్నారు.ఎమ్మెల్యే అనే పదవి ఇచ్చిన టీఆర్ఎస్ పార్టీ నాయకుల,కార్యకర్తల పట్టణ ప్రజలే అని గుర్తు పెట్టుకోవాలి, రాబోయే రోజుల్లో నీవు పార్టీకి చేసిన ద్రోహాన్ని వెంటాడుతూనే ఉంటుందని తెల్లం వెంకట్రావు తో ఎవరైతే కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారో నేటినుండి వారికి గులాబి పార్టీకి ఇకపై ఎటువంటి సంబంధం లేదని పార్టీ నాయకులు కార్యకర్తలు గమనించాలని ఎమ్మెల్సీ తాతా మధు తెలిపారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టాలి

**-వేతన సమస్యపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న కాంట్రాక్టు కార్మికులు**
**-కొత్తగూడెం రీజియన్ ఏఐటియూసి కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్) – సింగరేణిలో పనిచేస్తున్న సివిక్,వాటర్ సప్లై, గార్డెనింగ్ తదితర విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఎండలు తీవ్రత నేపథ్యంలో పనివేళలో మార్పులను చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురికాకుండా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సంపూర్ణంగా అందజేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తిలో టార్గెట్ ను పూర్తి చేసిన నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులకు కూడా ప్రతిఫలం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ లో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటి యూసి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వేసవి నేపథ్యంలో వివక్షత లేకుండా పర్మినెంట్ కార్మికులతో పాటుగా సమానంగా సౌకర్యాలను కల్పించాలని,రక్షణ చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు పూర్తికా వస్తున్నప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన సమస్యను పరిష్కారం చేయకుండా తాత్సారం చేయడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని, ఇప్పటికైనా స్పష్టమైన పరిష్కార మార్గాన్ని చూపెట్టాలని డిమాండ్ చేశారు.బొగ్గు ఉత్పత్తిలో, లాభాల సాధనలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు విషయంలో సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉన్నామని చెబుతూనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని ప్రభావం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు.కొన్ని కార్మిక సంఘాలు కాంట్రాక్ట్ కార్మికులలో ఉన్న ఆవేదనను ఆసరా చేసుకుని వేతనాలు తగ్గుతున్నాయని లేనిపోని అనుమానాలు కల్పించి గంధర గోల పరచటం సరికాదని సూచించారు. ప్రస్తుతం సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలను మెజారిటీ కార్మికులు పొందుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వేతనాల కన్నా మెరుగైన వేతనాలతో కూడిన జీవోను విడుదల చేసినప్పుడు మాత్రమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఆ వేతనాలను పొందే అవకాశం వస్తుందని తెలిపారు.ప్రస్తుతం పొందుతున్న వేతనాలలో ఎటువంటి తగ్గింపులు ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు ఎం చంద్రశేఖర్,సంజీవరావు, రమణ, అప్పారావు, పద్మ, కొండమ్మ, రామకృష్ణ, సంపత్, శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ సంఘం అధ్యక్షులు గా రాజేష్





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ సంఘం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా అధ్యక్షుడిగా మల్లవరపు రాజేష్ జూనియర్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం, ప్రధాన కార్యదర్శిగా జి శ్రీనివాస్ సూపర్నెంట్ జిల్లా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం, ఇతర కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గానికి రాష్ట్ర టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు తెలంగాణ పంచాయతీ మినిస్ట్రియల్ ఉద్యోగ సంఘం కొత్తగూడెం కన్వీనర్ అంకుబాబు, ఖమ్మం జిల్లా కన్వీనర్ మామునూరు రాజేష్ అభినందనలు తెలిపారు.నూతన కార్యవర్గం ఎన్నుకున్న అనంతరం జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర కార్యవర్గం సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జిల్లాలో ఉన్న సమస్యలు సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపడతానని చెప్పడం జరిగింది.అనంతరం మొదటి జనరల్ బాడీ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షుడు రాజేష్ ప్రవేశపెట్టిన తీర్మానాలు అధ్యక్షులు గా టి.అంకుబాబు , వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే.సర్వరాజ్ ని ఎన్నుకుంటూ తీర్మానం చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికలకు సహకరించినటువంటి ప్రతి ఉద్యోగస్తులకి, జిల్లా ఎన్నికల అధికారి రామారావు ఎంపీడీవో, శ్రీనివాస్ ఎంపీడీవో, ఆంజనేయులు ఏఈ కృతజ్ఞతలు తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ సంఘం అధ్యక్షులు గా రాజేష్



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ నిర్మాత డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ 135వ జయంతి సందర్భంగా పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో పథ సంచలనం రూట్ మార్చ్ నిర్వహించబడింది. ఈ పథసంచలనలో 200 మంది పైగా గణవేషధారి స్వయంసేవకులు పాల్గొన్నారు.ఈ రూట్ మార్చ్ మార్కెట్లోని భజన మందిరం నుండి ప్రారంభమై బస్టాండ్,అంబేద్కర్ సెంటర్, నటరాజ్ సెంటర్, శాస్త్రీ రోడ్ మీదుగా సాగి.తిరిగి రామాలయం చేరుకుంది. మార్గమధ్యలో మహిళలు స్వాగతం పలుకుతూ భగవా ధ్వజం మీద పుష్ప వర్షం కురిపించారు. పథ సంచలనం అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రాంత కార్యకారిణీ సభ్యులు, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ శ్రీరామ్ మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ సంఘాన్ని ప్రారంభించడానికి ప్రధాన కారణం ఇక్కడ ప్రజలు ఒక జాతి కాదని దేశమంతా పెద్ద ఎత్తున విష ప్రచారం జరుగుతున్న రోజుల్లో ఇది హిందూ రాష్ట్రమని ఇక్కడి ప్రజలు హిందువులని గట్టిగా చాటారన్నారు. సంఘం ప్రారంభించి ఈ 99 వ సంవత్సరంలో దేశమంతా ప్రజలలో మనమంతా హిందువులం ఇది హిందూ రాష్ట్రం అనే భావన జాగ్రత్తమైంది దేశానికి రాజకీయాలు ఎంత అవసరమో అంతే సామాజిక శక్తి కూడా అవసరం అని డాక్టర్ జి భావించారు డాక్టర్ జి కాంగ్రెస్ హిందూ మహాసభల్లో పనిచేసి కూడా వాటి నుండి బయటకు వచ్చి ఆర్ఎస్ఎస్ స్థాపించారు. ఈనాడు సంఘం ప్రపంచంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్న ఒక పెద్ద సామాజిక శక్తి. పంచ పరివర్తన అనే కార్యక్రమంలో భాగంగా స్వధర్మం–స్వదేశీ కుటుంబ వ్యవస్థ పటిష్టత, సామాజిక సమరసత– సద్భావన, పర్యావరణ పరిరక్షణ వంటి వివిధ రంగాలలో పరివర్తన కోసం తగిన శక్తిని నిర్మాణం చేసే పని సంఘం చేపట్టింది. దీనికోసం రాబోయే రోజుల్లో ఒక లక్ష గ్రామాలలో సంఘ శాఖలు విస్తరించడానికి కృషి చేస్తున్నాయి. ఈ పరివర్తన మనందరి సమిష్టి కృషి ద్వారానే సాధించగలమని అందరూ సంఘ శాఖల్లో పాల్గొంటూ భారతమాత పరమవైభవ సాధనకోసం జరిగుతున్న ఈ నిర్విరామ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంఘచాలక్ జిల్లా కార్యవాహ మేదరమెట్ల పార్థసారథి అధ్యక్షత వహించారు.నగర కార్యవాహ ఆకుల ఆనంద్, దొనికెల దేవేంద్ర సుర్ల ప్రతాప్, భీమల్ జైన్ కుమార్ పవన్ కళ్యాణ్ సదాశివ పావని భవానీ తదితరులు పాల్గొన్నారు.